
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మద్దా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 119 | శుక్రవారం 21 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 3/-


### ఈ నెల 29 నుంచి

# సీడ్ యాక్సెస్ రహదారి మూడో దశ పనులు

- ఈ ఆలయం నుంచి రైతులు ప్రారంభించిన పాదయాత్ర విజయవంతంగా జరిగింది
- రాజధాని నిర్మాణంలో భాగంగా ప్రస్తుతం ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ నిర్మాణంపై దృష్టి సారించాం
- ఆ తర్వాత విమానాశ్రయం నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటాం




**అమరావతి**

రాజధానిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సీడ్ యాక్సెస్ రహదారి మూడో దశ పనులను ఈనెల 29 నుంచి ప్రారం భిస్తామని మంత్రి నారాయణ చెప్పారు. గుంటూరు జిల్లా తుళ్లూరులోని శ్రీరామలింగేశ్వర స్వామి, శ్రీబాలకోటేశ్వర స్వామి ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. - మిగతా3లో

# ‘తెలంగాణ రైజింగ్’ ఆగదు

- చివరి నిమిషంలో రేవంత్ అమెరికా టూర్ రద్దు..
- అమెరికా సమావేశాలకు కేంద్రం అనుమతి నిరాకరణ
- ఈ నెల 23న లండన్ నుంచి హైదరాబాద్ చేరుకోనున్న సీఎం
- వచ్చే నెలలో అమెరికా వెళ్లే యోచన
- అమెరికా భేటీలకు అధికారులను పంపే అవకాశం



**హైదారాబాద్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన చివరి నిమిషంలో రద్దయింది. అమెరికాలో నిర్వహించాల్సిన ‘తెలంగాణ రైజింగ్’ సమావేశాలకు కేంద్ర విదేశాంగ శాఖ అనుమతి ఇవ్వకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీంతో బ్రిటన్ పర్యటన ముగించుకొని సీఎం ఈ నెల 23న లండన్ నుంచి నేరుగా హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. తెలంగాణకు భారీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి లండన్, అమెరికాలో ‘తెలంగాణ రైజింగ్’ పేరుతో సమావేశాలు నిర్వహిం చేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా అమెరికా లోని బోస్టన్, న్యూయార్క్‌లో సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి కార్యాలయం షెడ్యూల్ కూడా - మిగతా3లో

# నటి షావుకారు జానకి మృతి

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు



**(అంకుశం, అమరావతి, ఆగస్టు 21):**

ప్రముఖ సీనియర్ నటి, పద్మశ్రీ 'షావుకారు' జానకి శుక్రవారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఆమె మరణం తెలుగు సినీ పరిశ్రమకు తీరని లోటని పేర్కొన్నారు. "షావుకారు' చిత్రంతో సినీ ప్రేక్షకుల హదయాల్లో చెరగని ముద్ర వేసుకొని 'షావుకారు జానకి'గా విశేష కీర్తి ప్రతిష్టలు సంపాదించుకున్నారు. రాజమహేంద్రవరంలో జన్మించిన ఆమె దశాబ్దాలకు పైగా సాగిన తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో 400కు పైగా చిత్రాల్లో నటించి, వైవిధ్యమైన పాత్రలతో సహజ నటనను ప్రదర్శించి కోట్లాది మంది అభిమానులను మెప్పించారు' అని గుర్తుచేసుకున్నారు. తెలుగు చిత్రసీమలో తన అభినయంతో చెరగని ముద్ర వేసిన షావుకారు జానకి మరణం కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు..ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన సానుభూతిని తెలిపారు.

### పద్మావతి అమ్మవారి ఆలయంలో

# వైభవంగా వరలక్ష్మీ వ్రతం

- భక్తిశ్రద్ధలతో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు
- శోభాయమానంగా ముస్తాబైన అష్టలక్ష్మీ మండపం
- సాయంత్రం వైభవంగా స్వర్ణరథోత్సవం



**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 21**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం శుక్రవారం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ఆస్థాన మండపంలో నిర్వహించిన ఈ పవిత్ర వేడుకలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సిహెచ్. వెంకయ్య చౌదరి పాల్గొన్నారు.

**విశేష పూజలతో వరలక్ష్మీ వ్రతం**

వేకువజామున అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, మూలవర్లకు, ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహించారు. ఈ పర్వదినాన శ్రీ పద్మావతి అమ్మవారు బంగారు చీరతో విశేషంగా అలంకరించుకుని భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. అనంతరం ఉత్సవమూర్తిని ఆస్థాన మండపానికి వేంచేపు చేసి పద్మపీఠంపై ఆశీనులను చేశారు. విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కలశస్థాపన, అమ్మవారి ఆరాధన, అంగపూజ, లక్ష్మీ సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి తదితర వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రోజా, మల్లె, చామంతి, సంపంగి, తామర, తులసి తదితర సుగంధ, సంప్రదాయ పుష్పాలతో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో అర్చించారు. - మిగతా2లో

# రేపు కేరళకు పవన్ కళ్యాణ్

-- వైద్యుల సూచన మేరకు భుజానికి ఆయుర్వేద థెరపీ



**(అంకుశం, అమరావతి, ఆగస్టు 21):**


రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం కేరళం రాష్ట్రానికి వెళ్లనున్నారు. ఇటీవల ముంబైలో కుడి భుజం రొటేటర్ కఫ్ గాయానికి శస్త్ర చికిత్స చేయించుకున్న ఆయన, వైద్యుల సూచన మేరకు తదుపరి చికిత్సలో భాగంగా ఆయుర్వేద థెరపీ చేయించుకోనున్నారు. శస్త్ర చికిత్స అనంతరం వైద్యులు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. కొంతకాలం బహిరంగ కార్యక్రమాలు , విధులకి దూరంగా ఉండాలని వైద్యులు సూచించారు. పాలనా బాధ్యతల దష్ట్యా వారం రోజుల్లోనే పవన్ కళ్యాణ్ క్యాంపు కార్యాలయానికి అందుబాటులోకి వచ్చారు. ముందస్తుగా ఖరారైన ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనడం, వరుసగా శాఖాపరమైన సమీక్షలు, పార్టీ అంతర్గత సమావేశాలను నిర్వహించడం చేశారు. ఈ క్రమంలో శస్త్ర చికిత్స చేసిన భుజం భాగంలో వాపు పెరగడంతోపాటు తీవ్రమైన జ్వరం కూడా వచ్చింది. ప్రస్తుతం వైద్యుల సలహా మేరకు భుజం పూర్తిస్థాయిలో కోలుకునేందుకు కేరళంలో ప్రత్యేక ఆయుర్వేద థెరపీ చేయించుకోనున్నారు.

# 23 నుంచి ఏఈఈ పోస్టులకు పరీక్షలు

-- 629 ఏఈఈ పోస్టులకు 1.05 లక్షల అభ్యర్థులు దరఖాస్తు

-- ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి

**(అంకుశం, అమరావతి, ఆగస్టు 21):**



రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) పోస్టుల భర్తీకి ఈ నెల 23 నుంచి 27 వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి తెలిపారు. పరీక్షలను పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. పరీక్షలు రోజుకు రెండు షిఫ్టుల్లో జరుగుతాయి. మొదటి షిఫ్ట్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండో షిఫ్ట్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహిస్తారు. అభ్యర్థులు ఒరిజినల్ హాల్‌టికెట్‌తో పాటు ఆధార్, పాన్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ వంటి ఫొటో గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఫేస్ వెరిఫికేషన్, మెటల్ డిటెక్టర్‌తో తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, కాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, పుస్తకాలు, కాగితాలు అనుమతించబోమన్నారు. ఉద్యోగం ఇప్పిస్తామంటూ దళారులు చేసే ప్రచారాన్ని నమ్మొద్దని, అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని సీఎండీ సూచించారు.

# ఎంపీ అవినాష్‌రెడ్డి ఇంట్లో సీబీఐ సోదాలు

-- రూ. 24 లక్షల నగదు సీజ్

**(అంకుశం, హైదరాబాద్, ఆగస్టు 21):**



కడప పార్లమెంటు సభ్యుడు అవినాష్‌రెడ్డి ఇంట్లో శుక్రవారం సీబీఐ సోదాలు నిర్వహించింది. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలు ముగిశాయి. సీబీఐ కేసు ఆధారంగా హైదరాబాద్, కడప సహా ఏడు చోట్ల ఈడీ తనిఖీలు చేపట్టింది. ఈ కేసులోని కీలక నిందితుల నివాసాల్లో సోదాలు జరిగాయి. పలు పత్రాలు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. వైకాపా ఎంపీ అవినాష్ రెడ్డి నివాసాల్లోనూ ఈడీ అధికారులు తనిఖీలు చేశారు. అవినాష్ నివాసంలో లెక్క చూపని రూ.24లక్షల నగదును సీజ్ చేశారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా జరిగిన వరలక్ష్మి వ్రతం వేడుకలు




**రొద్దం** మండల వ్యాప్తంగా వరలక్ష్మి వ్రతం వేడుకలును మహిళలు శుక్రవారం అంగరంగ వైభోవంగా జరుపుకొన్నారు.అమ్మ వారికి ఎంతో ముచ్చట గా నగలు, రక రకాల పూలుతో అలంకరించి , వ్రతాన్ని జరుపుకొన్నారు.పిండి వంటలు,చేసి నైవేద్యం పెట్టి అమ్మ వారికి సమర్పించారు. పూజకు రక రకాల పండ్లు, డబ్బులు, నగలు తో అలంకరించారు. అమ్మ వారికి పసుపు, కుంకుమ, గాజులు, చీరలు, సమర్పించారు. ఈ నేపథ్యం లో దుకాణాల దగ్గర, పూల దగ్గర, ఫ్యాన్సీ షాపుల దగ్గర వరలక్ష్మి వ్రతానికి కావలిసిన వస్తువులు కొనుగోలు చేయడానికి మహిళలు పోటీపడ్డారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా ప్రతి గ్రామములో పెద్ద పండుగ ల వాతావరణము నెలకొంది..

## చిలకం మధు కు... ఛాన్స్ ఇవ్వడం అభినందనీయం.

**అభినందించిన జనసేన జిల్లా నేత చిలమత్తూరి వెంకటేష్.**

**గోరంట్ల ం.** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కూటమి స్థానిక సంస్థల ఎన్నికల విధి విధానాల రూపకల్పన కమిటీలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మవరం ఇంచార్జి చిలకం మధుసూదన్ రెడ్డి ని నియమించినందుకు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్న అయన మరిన్ని ఉన్నత పదవులు ఆశించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను



## ఎన్‌హెచ్ఏఐ కీలక నిర్ణయం.. వారికి రూ.350కే నెలవారీ పాస్!

జాతీయ రహదారులపై ప్రయాణించే స్థానిక వాహనదారులకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) ఒక శుభవార్త అందించింది. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 121 టోల్‌ప్లాజాల వద్ద డిజిటల్ లోకల్ పాస్ సౌకర్యాన్ని విస్తరించింది. ఈ పథకం కింద, టోల్‌ప్లాజాకు 20 కిలోమీటర్ల పరిధిలో నివసించే అర్హులైన స్థానికులు కేవలం రూ.350 చెల్లించి నెలవారీ పాస్‌ను పొందవచ్చు. ఈ పాస్‌తో ఆ నిర్దిష్ట టోల్‌ప్లాజా వద్ద నెల రోజుల పాటు ఎన్నిసార్లైనా ప్రయాణించే వెసులుబాటు కలుగుతుంది. ఈ డిజిటల్ పాస్ విధానం పూర్తిగా ఆన్‌లైన్‌మయం కావడంతో స్థానికులకు ప్రక్రియ మరింత సులభతరం కానుంది. వాణిజ్యేతర వాహనాలు కలిగిన అర్హులైన వినియోగదారులు 'రాజమార్గయాత్ర' మొబైల్ యాప్ ద్వారా ఈ పాస్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుదారుడి నివాస చిరునామా, వాహన వివరాలు, ఫాస్టాగ్ వంటివి డిజీలాకర్, వాహన్ (వాూనాూచీ) పోర్టల్స్ ద్వారా డిజిటల్‌గానే ధ్రువీకరించుకుంటారు. దీంతో గతంలోలాగా పత్రాలను తీసుకుని టోల్‌ప్లాజా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం చాలా వరకు తప్పుతుంది. ఈ పాస్ నేరుగా వాహనం ఫాస్టాగ్‌కు అనుసంధానం చేయబడుతుంది.
భవిష్యత్తులో బ్యారియర్-రహిత (మల్టీ-లేన్ ఫ్రీ ఫ్లో) టోలింగ్ వ్యవస్థను అమలు చేసే దిశగా ఎన్‌హెచ్ఏఐ తీసుకుంటున్న చర్యల్లో ఈ డిజిటల్ పాస్ ఒక కీలక ముందడుగు. కొత్త ఆటోమేటెడ్ వ్యవస్థలో సరైన లోకల్ పాస్ లేని స్థానిక వాహనదారులకు టోల్ చెల్లించనందుకు ఈ-నోటీసులు జారీ అయ్యే ప్రమాదం ఉంది. ఈ సమస్యను నివారించేందుకే ఈ డిజిటల్ పాస్ విధానాన్ని ప్రోత్సహిస్తున్నారు. దేశంలో మొట్టమొదటి డిజిటల్ లోకల్ పాస్‌ను గత నెలలో ఢిల్లీలోని ముండ్కా-బక్కర్‌వాలా టోల్‌ప్లాజా వద్ద ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ప్రస్తుతం ఈ సౌకర్యం అందుబాటులో ఉన్న 121 టోల్‌ప్లాజాల పూర్తి జాబితా 'రాజమార్గయాత్ర' యాప్‌లో అందుబాటులో ఉంది. టోల్‌ప్లాజాకు 20 కి.మీ. పరిధి అవతల నివసించే వారు లేదా ఈ జాబితాలో లేని ప్లాజాల వద్ద పాత పద్ధతిలోనే నేరుగా టోల్‌ప్లాజా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కాగా, ఈ రూ.350 లోకల్ పాస్ అనేది ఎన్‌హెచ్ఏఐ అందించే రూ.3,075 (2026-27 సంవత్సరానికి) వార్షిక పాస్‌కు పూర్తిగా భిన్నమైనదని అధికారులు స్పష్టం చేశారు.

## యువతే టార్గెట్..

పెద్ద సభలు.. భారీ ప్రసంగాలు.. రాజకీయ నినాదాలు. ఇలాంటి సంప్రదాయ ప్రచారానికి భిన్నంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పుడు యువతతో నేరుగా మాట్లాడుతున్నారు. ముఖ్యంగా జనరేషన్-జెడ్ (జెన్-జీ), యువతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారితో ముఖాముఖి చర్చిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగానూ అదే తరహా సంభాషణకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

**విద్యార్థుల సమస్యల నుంచి..**

యువతను చేరుకునే ఈ ప్రయత్నం 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంతో మరింత ఊపందుకుంది. పోటీ పరీక్షల ఒత్తిడి, పేపర్ లీకులు, విద్యా వ్యవస్థలో జాప్యం వంటి సమస్యలపై ఇందులో చర్చలు జరిగాయి. కోటా, డెహ్రాడూన్, ప్రయాగ్‌రాజ్ వంటి కేంద్రాల్లో మొదలైన ఈ కార్యక్రమం క్రమంగా విస్తరించింది.

**యువతులపై ప్రత్యేక దృష్టి**

ఇటీవల పూణెలో జరిగిన కార్యక్రమాల్లో రాహుల్ గాంధీ యువతుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. కెరీర్‌లో ఎదురయ్యే అడ్డంకులు, భద్రత, ఉద్యోగ ప్రదేశాల్లో పరిస్థితులు, కుటుంబం, సమాజం విధించే ఆంక్షలపై వారితో మాట్లాడారు. సమాజం తమను ఎలా చూస్తోంది? భయాన్ని ఎలా ఉపయోగిస్తున్నారు? ఎలాంటి హింసను ఎదుర్కొంటున్నారు? అది ఎక్కడ జరుగుతోంది? వంటి అంశాలపై యువతులు తమ అనుభవాలను పంచుకోవాలని రాహుల్ కోరారు.

**వ్యక్తిగత అనుభవాలే చర్చకు బాట**

మహిళా సహచరులు పంచుకున్న వ్యక్తిగత అనుభవాలను కూడా రాహుల్ గాంధీ చర్చకు తీసుకొచ్చారు. శ్రద్ధ పేరుతో నియంత్రణ, చిన్న వయసులో పెళ్లి, పితృస్వామ్య భావజాలం, నైతిక పోలిసింగ్, భద్రత, వైద్య సదుపాయాల కొరత, వ్యక్తిగత నిర్ణయాలపై ఆంక్షల వంటి అంశాలు చర్చకు వచ్చాయి.

**సోషల్ మీడియాలో కొత్త పంథా**

డిజిటల్ వేదికల్లోనూ ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రశ్నలు-సమాధానాలు, రీల్స్ వంటి సులభమైన ఫార్మాట్లతో యువతను చేరుకుంటున్నారు. గిగ్ ఎకానమీలో ఉద్యోగ భద్రత, మానసిక ఆరోగ్యం వంటి ఆధునిక సమస్యలపై మాట్లాడుతున్నారు.

## కడప ఎంపీ అవినాష్‌రెడ్డి నివాసంలో ఈడీ సోదాలు

-**మొదటిపేజీ తరువాయి**

తాళం వేసి ఉండటంతో బయటే కొద్ది సేపు వేచి ఉన్నారు. కాసేపటికి అవినాష్‌రెడ్డి చిన్నాన్న మనోహర్‌రెడ్డిని పిలిపించిన అధికారులు.. తాళం తెరిపించి సోదాలు జరుపుతున్నారు. వివేకా హత్య కేసు నిందితులు సునీల్ యాదవ్, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి ఇళ్లలోనూ సోదాలు చేపట్టారు. సీబీఐ కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. వివేకా హత్య కేసులో రాజకీయ నేతల ప్రమేయం, మనీలాండరింగ్‌పై ఈడీ ఆరా తీస్తోంది. హత్యకు ముందు నగదు లావాదేవీల వ్యవహారం బయటకు రావడంతో ఈడీ రంగంలోకి దిగింది. సీబీఐ దర్యాప్తు సమయంలో బయటకొచ్చిన అంశాలపై మరింత లోతుగా విచారణ చేస్తోంది. నిందితులకు ఇచ్చిన రూ.4 కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి, ఎలా వచ్చాయన్న అంశంపైనే ఈడీ ప్రధానం దృష్టి సారించింది.

## ఈ నెల 29 నుంచి సీడ్ యాక్సెస్ రహదారి మూడో దశ పనులు

-**మొదటిపేజీ తరువాయి**

నారాయణ మాట్లాడుతూ... ఈ ఆలయం నుంచి రైతులు ప్రారంభించిన పాదయాత్ర విజయవంతంగా జరిగిందని చెప్పారు. రాజధాని నిర్మాణంలో భాగంగా ప్రస్తుతం ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ నిర్మాణంపై దృష్టి సారించామని.. ఆ తర్వాత విమానాశ్రయం నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని మంత్రి చెప్పారు. ఇకపై ప్రతినెలా ఒక్కో టవర్ నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడించారు. రైతుల ప్లాట్ల అభివృద్ధి కోసం ఈనెల 27న టెండర్లు ఓపెన్ చేస్తున్నామని, ఆ తర్వాత వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు.

## స్థానికసమరం వేళ పరీక్షల పరేషాన్లు!

-**మొదటిపేజీ తరువాయి**

వేదిక అసెంబ్లీ... డీఎస్సీలో జరిగాయంటున్న అక్రమాలపై నిజనిర్ధారణ. అంతా సక్రమం, పారదర్శకం.. అంటూ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్. చర్చించడానికి ఎక్కడైనా రెడీ అని లోకేష్ ఛాలెంజ్. టార్గెట్ పేరు వైసీపీ చీఫ్ జగన్. 19వ తేదీ బుధవారం వేదిక అసెంబ్లీ.. ఈసారి బెత్తమెత్తుకుని, వాతలు పెడుతున్నది సీఎం చంద్రబాబు... సబ్జెక్ట్ ఏంటంటే- గతంలో జరిగిన గ్రూప్-1లో అక్రమాలపై సిట్ రిపోర్ట్. ఏటూజెడ్ చదివి వినిపించి అందరి లెక్కలూ తేలుస్తానని వార్నింగ్ ఇవ్వడం. ఇక్కడ టార్గెట్ పేరు జగన్ జమానా. 20వ తేదీ గురువారం వేదిక తాడేపల్లి వైసీపీ సెంట్రలాఫీసు.. మీడియాతో జగన్ లాంగెస్ట్ ఇన్నింగ్స్. తాము పెట్టిన ఏపీపీఎస్సీ పరీక్షపై శ్వేతపత్రం విడుదల. లోకేష్ పెట్టిన మెగా డీఎస్సీ దగా డీఎస్సీగా మారిందని సీరియస్...

## స్మార్ట్‌ఫోన్ తయారీలో దూసుకెళుతోన్న భారత్..

ప్రపంచ స్మార్ట్‌ఫోన్ తయారీలో భారత్ వాటా మరింత పెరగనుంది. మరో ఏడాది లేదా రెండేళ్లలో ప్రపంచ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తిలో భారత్ వాటా 20 శాతానికి చేరే అవకాశం ఉందని 'వన్ వరల్డ్ ఔట్‌లుక్' నివేదిక తెలిపింది. ప్రపంచ ఎలక్ట్రానిక్స్ సరఫరా వ్యవస్థలో చైనాకు ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా భారత్ వేగంగా ఎదుగుతున్నట్లు నివేదిక పేర్కొంది. చైనాపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు కంపెనీలు ఇతర దేశాల్లో తయారీని విస్తరిస్తున్నాయి. ఈ వ్యూహాన్ని 'చైనా ప్లస్ వన్'గా వ్యవహరిస్తున్నారు. కొవిడ్ సమయంలో సరఫరా వ్యవస్థల్లో తలెత్తిన అంతరాయాలు ఈ మార్పునకు ప్రధాన కారణంగా నిలిచాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సుంకాలు, కీలక సాంకేతికతలపై ఆంక్షలు కూడా కంపెనీలను తయారీ కేంద్రాలను విస్తరించేలా చేశాయి. 2025 నాటికి చైనా, భారత్, వియత్నాం కలిసి ప్రపంచ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తిలో 90 శాతానికి పైగా వాటా కలిగి ఉన్నాయని నివేదిక తెలిపింది. ఇందులో చైనా 63 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉంది. భారత్ వాటా 18 శాతానికి చేరింది. భారత్ వాటా వచ్చే ఒకటి, రెండేళ్లలో 20 శాతానికి పెరగొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నట్లు నివేదిక పేర్కొంది. దీంతో ప్రపంచ స్మార్ట్‌ఫోన్ తయారీలో ప్రతి ఐదు ఫోన్లలో ఒకటి భారత్‌లో తయారయ్యే అవకాశం ఉంది.

## జనసేన తెలంగాణ అధికార ప్రతినిధిగా డాక్టర్ శ్రీనివాసరావు నియామకం

జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తెలంగాణ రాష్ట్ర ప్రజారోగ్య శాఖ మాజీ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు జనసేన పార్టీ నాయకత్వం అధికారిక ప్రకటన చేసింది. ఈ నియామకంపై శ్రీనివాసరావు స్పందిస్తూ... తనపై ప్రత్యేక నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యతను ఎంతో వినమ్రతతో, నిబద్ధతతో స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ప్రజా సమస్యలపై జనసేన వైఖరిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజాసేవే తన ప్రథమ లక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణలో జనసేన పార్టీ విస్తరణకు, బలోపేతానికి నిరంతరం శ్రమిస్తూ, క్షేత్రస్థాయి ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చి.. పార్టీకి-ప్రజలకు మధ్య బలమైన వారధిగా నిలుస్తానని చెప్పారు. ఈ నియామకానికి సహకరించిన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరికి, సీనియర్ నాయకత్వానికి, తనకు అండగా నిలుస్తున్న జనసైనికులు, వీర మహిళలు, పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాయదుర్గం భూముల వేలం.. సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

తెలంగాణలోని రాయదుర్గం పాన్ మక్తా భూముల వేలం ప్రక్రియలో జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ వేలాన్ని నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఏవైనా అభ్యంతరాలు ఉంటే హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) రాయదుర్గం పాన్ మక్తాలోని సుమారు 11 ఎకరాల భూమిని వేలం వేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎకరాకు కనీస ధరను రూ.175 కోట్లుగా నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ జువ్వాడి ప్రణయ సింహారావు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది నీరజ్ కిషన్ కౌల్ వాదనలు వినిపిస్తూ, గతంలో కంచ గచ్చిబౌలిలోని భూముల వేలాన్ని సుప్రీంకోర్టు నిలిపివేసిందని, ప్రస్తుతం ప్రభుత్వం అవే రక్షిత భూములను వేలం వేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అయితే, తెలంగాణ ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ ఈ ఆరోపణలను తోసిపుచ్చారు. పిటిషనర్ కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన వాదించారు. ప్రస్తుతం వేలానికి ఉంచిన రాయదుర్గం భూములకు, గతంలో స్టే ఇచ్చిన కంచ గచ్చిబౌలి భూములకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ రెండు ప్రాంతాల మధ్య దాదాపు 5 కిలోమీటర్ల దూరం ఉందన్న విషయాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాయదుర్గం భూముల వేలం ప్రక్రియకు మార్గం సుగమమైంది.

## నా టార్గెట్ రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ కాదు

మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. కుమార్తె వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ సురేఖ పదవికి రాజీనామా చేయాలని ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. ఈ తరుణంలో కొండా సుస్మిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కేవలం సీఎం రేవంత్ రెడ్డిని మాత్రమే లక్ష్యంగా చేసుకొని ఆ వ్యాఖ్యలు చేశానని స్పష్టం చేశారు. "సీఎం రేవంత్ రెడ్డి పరకాల వచ్చి రేవూరి ప్రకాశ్ రెడ్డికి ఎమ్మెల్యే సీటు ఇస్తున్నట్లు ప్రకటించారు. నేను రేవంత్ రెడ్డిని మాత్రమే లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేశాను. పార్టీని కాదు. నాకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మీనాక్షి నటరాజన్‌పై చాలా గౌరవం ఉంది. కానీ, రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబం అవినీతికి పాల్పడుతోంది. అందుకే వారిని టార్గెట్ చేసుకున్నాను. పైగా ఎమ్మెల్యే టికెట్ ఎవరికివ్వాలో నిర్ణయించడానికి ఆయన ఎవరు? సీడబ్ల్యూసీ సమావేశాల వంటి వ్యవస్థ ఉంది కదా. ఆ ప్రకారంగానే అభ్యర్థులను ప్రకటిస్తారు. నేను అదే ప్రశ్నించాను. నేను స్వతంత్రగా పోటీ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాను"

## పద్మావతి అమ్మవారి ఆలయంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం

-**మొదటిపేజీ తరువాయి**

తొమ్మిది గ్రంథులతో అమ్మవారిని అలంకరించి, ఒక్కో గ్రంథిని ఒక్కో దేవతకు ప్రతీకగా పూజించారు. అనంతరం 12 రకాల నైవేద్యాలను సమర్పించి మహా మంగళహారతితో వ్రతాన్ని ముగించారు.

**మహిళలకు మంగళప్రదమైన వరలక్ష్మీ వ్రతం**

వరలక్ష్మీ వ్రతం ఆచరించడం ద్వారా సత్సంతానం, దీర్ఘమాంగల్య సౌఖ్యం, సిరిసంపదలు, ఆరోగ్యం, కుటుంబ సౌఖ్యం కలుగుతాయని పురాణాలు తెలియజేస్తున్నాయని ఆలయ అర్చకులు తెలిపారు. సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మి అనుగ్రహంతో తిరుచానూరులో శ్రీ పద్మావతి అమ్మవారు అవతరించినందున, అమ్మవారి సన్నిధిలో వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించడం అత్యంత విశిష్టమైనదని పేర్కొన్నారు.

**భక్తులకు విస్తృత ఏర్పాట్లు : టిటిడి జేఈవో ఏ. శరత్**

టీటీడీ జేఈవో డా. ఏ. శరత్ మాట్లాడుతూ, వరలక్ష్మీ వ్రతానికి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూలైన్లు, అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ తదితర ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. భక్తులందరికీ అమ్మవారి ప్రసాదాలు అందించేలా చర్యలు చేపట్టామన్నారు. వ్రత కార్యక్రమాన్ని భక్తులు వీక్షించేలా ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**పుష్ప సౌందర్యంతో కనువిందు చేసిన వ్రత మండపం**

టీటీడీ ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్రత మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. 60 మంది సిబ్బంది మూడు రోజుల పాటు శ్రమించి సుమారు మూడు టన్నుల సంప్రదాయ పుష్పాలు, 14 రకాల 30 వేల కట్ ఫ్లవర్స్‌తో ఆలయం, ఆస్థాన మండపం, వ్రత మండపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. డ్రాగన్ ఫ్రూట్, ద్రాక్ష, ముసాంబి, పైనాపిల్ తదితర పండ్లు, వివిధ రకాల పుష్పాలతో వ్రత మండపాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. మండపం పైభాగంలో గజలక్ష్మి అమ్మవారు, ఇరువైపులా ఐరావతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అష్టలక్ష్మి మూర్తులు, రంగురంగుల రోజాలు, తామరపూలతో ఆస్థాన మండపం శోభాయమానంగా అలంకరించారు.

**ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష వీక్షణ**

భక్తులందరూ వరలక్ష్మీ వ్రతాన్ని వీక్షించేందుకు ఆస్థాన మండపం, పుష్కరిణి, వాహన మండపం, ఫ్రైడే గార్డెన్స్, తొలప్ప గార్డెన్, గేట్ నం.3 తదితర ప్రాంతాల్లో మొత్తం ఏడు ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

**స్వర్ణరథంపై అమ్మవారి దివ్య విహారం**

వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శ్రీ పద్మావతి అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దివ్య దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు జీ. భానుప్రకాశ్ రెడ్డి, ఎన్. సదాశివరావు, సురేష్ కుమార్, శ్రీమతి జానకి దేవి, శ్రీమతి రంగశ్రీ, సీవీఎస్వో మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఇతర అధికారులు, సిబ్బంది, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరిపై కన్ను... అంత్రరాష్ట్ర రాకెట్ పై కోరాడ..!!





-**మొదటిపేజీ తరువాయి**

బాధితులను కాపాడారు.పెనుకొండ ఆర్డీఓ టి. ఆనంద కుమార్ సారథ్యంలో గోరంట్ల మండలం చింతలపల్లి, ముతరాయని తండా (వానవోలు పంచాయతీ) మరియు పులేరు రోడ్డు వద్ద దాడులు నిర్వహించి 36 మందిని రక్షించారు. బాధితుల్లో 4 నెలల పసిపాప నుంచి 63 ఏళ్ల వృద్ధుల వరకు ఉన్నారు.భట్టీల్లో నరకయాతన అహ్మద్‌నగర్ జిల్లాకు చెందిన ప్రధాన కాంట్రాక్టర్ రమేష్ తారు రాథోడ్, ఆష్టి తాలూకాకు చెందిన ఏజెంట్/మధ్యవర్తి ప్రకాష్ దేవిచంద్ రాథోడ్‌లు అప్పుల పేరుతో ఈ పేద కుటుంబాలను మోసగించారు.
తాగునీరు, విద్యుత్, శౌచాలయాలు లేని అపరిశుభ్ర తాత్కాలిక గుడారాల్లో వీరిని బంధించారు.నల్లటి దట్టమైన పొగ, తీవ్రమైన వేడి ఉండే బొగ్గు భట్టీల్లో రాత్రింబవళ్ళు కనీస విశ్రాంతి లేకుండా పని చేయిస్తూ, పైసా కూలీ ఇవ్వకుండా బాండెడ్ లేబర్‌గా మార్చేశారు."మా అజ్ఞానాన్ని, పేదరికాన్ని ఆసరాగా చేసుకుని మా బతుకులను చీకటి కొట్టులోకి నెట్టారు. కలెక్టర్ గారు, అధికారులు రాకపోయి ఉంటే మేం ఇక్కడే ప్రాణాలు వదిలేవాళ్ళం" అని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు.
వెట్టిచాకిరీ నిరోధక చట్టం - 1976 కింద బాధితులందరికీ ఆర్డీఓలు అధికారికంగా 'రిలీజ్ సర్టిఫికెట్లు' పంపిణీ చేశారు. కాంట్రాక్టర్లు వీరిపై మోపిన అక్రమ రుణాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. బాధితులకు తక్షణమే భోజనం, రక్షణ కల్పించి, మెడికల్ క్యాంప్ నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేశారు. కలెక్టరేట్ వద్ద వారికి అవసరమైన ఆర్థిక సాయం, ప్రయాణ ఖర్చులు అందించి, ప్రత్యేక వాహనాల్లో మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లా నిజాంపూర్ తాలూకాకు సురక్షితంగా పంపించారు.
జిల్లా కలెక్టర్ హెచ్చరిక...
"మానవ హక్కులను కాలరాస్తూ, అమాయక గిరిజన కార్మికులను అక్రమ రవాణా చేసి వెట్టిచాకిరీకి గురిచేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. ఇటువంటి అక్రమ వ్యాపారాలు, శ్రమదోపిడీలపై జిల్లావ్యాప్తంగా నిరంతరం తనిఖీలు కొనసాగుతాయి" అని అధికారులు స్పష్టం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి ఉపకులపతిగా ఆచార్య సి. షీలా రెడ్డి బాధ్యతల స్వీకరణ



**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ ఆగస్టు 21** ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో అత్యంత సీనియర్ ఆచార్యులు, రాజకీయ శాస్త్ర విభాగానికి చెందిన ఆచార్య సి. షీలా రెడ్డి, ఆచార్య ఎస్.ఏ. కోరి పదవీకాలం ఆగస్టు 20వ తేదీన పూర్తయిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, అనంతపురము ఇన్‌చార్జి ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించారు. ఆచార్య సి. షీలా రెడ్డి ప్ర ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో విద్యా వ్యవహారాల డీన్‌గా బాధ్యతలు నిర్వహించారు. విశ్వవిద్యాలయంలో చేరకముందు ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రతిష్ఠాత్మక శ్రీ వేంకటేశ్వర కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. ప్రిన్సిపాల్‌గా ఆమె అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా, 2023 గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) కళాశాల ట్రస్ట్ ఆమెకు ఉత్తమ ఉద్యోగి పతకాన్ని ప్రదానం చేసింది. ఆచార్య షీలా రెడ్డి తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అధ్యాపక వృత్తిని ప్రారంభించారు. అనంతరం న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో సామాజిక న్యాయానికి సంబంధించిన డాక్టర్ అంబేడ్కర్ పీఠం చైర్ ప్రొఫెసర్‌గా పనిచేశారు.లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన అనేక శిక్షణా కార్యక్రమాల రూపకల్పన, నిర్వహణలో ఆమె భాగస్వామ్యమయ్యారు. భారత ప్రభుత్వంలోని అఖిల భారత సర్వీసులు, కేంద్ర సర్వీసులు, రక్షణ సర్వీసులకు చెందిన సీనియర్ అధికారుల కోసం ఐ ఐ పి నిర్వహించే పది నెలల ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన లిలి'అడ్వాన్స్‌డ్ ప్రొఫెషనల్ ప్రోగ్రామ్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషను ఆమె మూడుసార్లు విజయవంతంగా సమన్వయం చేశారు. జర్మనీలోని యూనివర్సిటీ ఆఫ్ పాట్స్‌డామ్‌కు చెందిన పాట్స్‌డామ్ సెంటర్ ఫర్ పాలసీ మేనేజ్‌మెంట్, ఆఫ్ఘనిస్తాన్‌లతో ఐఐపి ఏసహకారాన్ని ఆచార్య షీలా రెడ్డి సులభతరం చేశారు. ఈ సహకారంతో 2013--15 మధ్య ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన డీన్లు, ఆచార్యులు, నిపుణుల కోసం మూడు వింటర్ స్కూళ్ల నిర్వహణకు ఆమె కృషి చేశారు. ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయ అకడమిక్ కౌన్సిల్ సభ్యురాలిగా కూడా పనిచేశారు. ఆచార్య షీలా రెడ్డి ఆరు పుస్తకాలను రచించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పత్రికల్లో విస్తృతంగా పరిశోధనా వ్యాసాలను ప్రచురించారు.

## రాయదుర్గానికి 25న మంత్రి నారా లోకేష్ రాక.

**- పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన ఎమ్మెల్యే కాలవ., ఎస్పీ జగదీష్.**



**అంకుశం న్యూస్ రాయదుర్గం ఆగస్టు 21** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఈ నెల 25న రాయదుర్గం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. నియోజకవర్గంలో 300 మెగావాట్ల సుజలాన్ కంపెనీ ప్లాంటుకు ఆయన శంకుస్థాపన చేస్తారు. ఈ నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శుక్రవారం కనేకల్లు క్రాస్ సభాస్థలిని సందర్శించారు. జిల్లా ఎస్పీ జగదీష్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పర్యటన కొనసాగే ప్రాంతాలను సందర్శించి ఏర్పాట్లపై సమీక్షించారు. మంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేయనున్న సభా వేదిక, స్టాల్స్, పెద్ద సంఖ్యలో తరలివచ్చే ప్రజలకు అవసరమైన సౌకర్యాలు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు తదితర అంశాలపై చర్చించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వాహనాల పార్కింగ్, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ జగదీష్ అధికారులకు సూచించారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

## బండ్ల గణేష్ నివాసానికి ఎమ్మెల్యే పరిటాల సునీత

**కుమార్తె, అల్లుడికి ధర్మవరం పట్టు వస్త్రాలు ఇచ్చి శుభాకాంక్షలు**



**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 21** సినీనటుడు, నిర్మాత బండ్ల గణేష్ నివాసానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వెళ్లారు. గత ఆదివారం బండ్ల గణేష్ కుమార్తె జనని, అల్లుడు సూర్య తేజ వివాహం ఘనంగా జరిగింది. వివాహానికి పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ హాజరయ్యారు. ఆరోజు హాజరు కాలేకపోయిన ఎమ్మెల్యే సునీత శుక్రవారం ఫిల్మ్ నగర్ లోని బండ్ల గణేష్ నివాసానికి వెళ్లారు. గణేష్ దంపతులు ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం పలికారు. నూతన వధూవరులకు ఆమె ధర్మవరం పట్టువస్త్రాలు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం కుటుంబసభ్యులతో ఆత్మీయంగా గడిపారు. శ్రీరాములయ్య సినిమా సమయం నుంచి బండ్లగణేష్ కు పరిటాల కుటుంబంతో అనుబంధం ఉంది. ఆ సినిమాలో నటించిన బండ్ల గణేష్ పరిటాల రవితో సన్నిహితంగా ఉండే వారు. ఆ రోజులను గణేష్ మరోసారి గుర్తు చేసుకున్నారు. పరిటాల రవితో అనుబంధాన్ని మరువలేనిదని గణేష్ అన్నారు..

## స్థానిక సంస్థల ఎన్నికల కమిటీ లో చిలకం మధు



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 21** స్థానిక సంస్థల ఎన్నికల విధి విధానాల రూపకల్పన కమిటీలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిని నియమించినందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, నాకు అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి, విజయవంతంగా పూర్తి చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు.ఇదే సందర్భంగా కొత్త పేట జనసేన నాయకులు కోటిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు చిలకం మధుసూదనరెడ్డి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## తిరుపతిలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ విగ్రహానికి ఘనంగా పుష్పాంజలి



**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 21** భక్త కవయిత్రి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 209వ వర్ధంతిని పురస్కరించుకుని తిరుపతిలోని ఎం.ఆర్.పల్లి సర్కిల్ వద్ద ఉన్న వెంగమాంబ విగ్రహానికి తరిగొండ వెంగమాంబ ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డా. వేమ వెంకటరత్నం శుక్రవారం ఘనంగా పుష్పాంజలి ఘటించారు.వర్ధంతి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులచే సంగీత కచేరి నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి హరికథ గానం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో వెంగమాంబ ప్రాజెక్టు ఏఈవో శ్రీమతి అరుణకుమారి, సూపరింటెండెంట్ శ్రీమతి ఎన్ సుశీల, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం శుక్రవారం శ్రీ వరలక్ష్మి వ్రతం సందర్బంగా ధర్మవరం దుర్గమ్మ కు పూజలు!



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 21** శ్రావణమాసం శుక్రవారం ధర్మవరం దుర్గమ్మ తల్లి కి పలువురు స్థానిక మహిళలు భక్తి శ్రద్దలతో పూజలు చేశారు. అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించిన అనంతరం ఘనంగా పూజలు చేశారు. ధర్మవరం ప్రజల ఆరాధ్య దేవత ధర్మవరం దుర్గమ్మ దేవాలయం శ్రీ వరలక్ష్మి వ్రతం పర్వదినం సందర్భంగా కళ కళ లాడింది. కాగా బళ్లారి దుర్గమ్మ ఈ దేవత కి సోదరి కావడం విశేషం. ప్రతి శుక్రవారం మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుగు తాయి. మహిమ కల మాతల్లి ధర్మవరం దుర్గమ్మ అంటూ ఇక్కడి చేనేతలు మరియూ ధర్మవరం ప్రజలు అనేకమంది భక్తి తో కొలుస్తారు ఈ కార్యక్రమం లో దుర్గమ్మ ఆలయం ఉట్లమాను కమిటీ అధ్యక్షులు బోయ నరసింహులు తదితరులు పాల్గొన్నారు

## 'బెస్ట్ స్టేట్ లింక్డ్ ఇష్యూయర్' అవార్డును అందుకున్న ఏపీఎండీసీ




**(అంకుశం, విజయవాడ, ఆగస్టు 21):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రతిష్ఠాత్మక "బెస్ట్ స్టేట్ లింక్డ్ ఇష్యూయర్" అవార్డు లభించింది. 2026 ఆగస్టు 20న ముంబైలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. కార్పొరేట్ బాండ్ మార్కెట్ ద్వారా సెక్యూర్డ్ నాన్--కన్వర్టిబుల్ డిబెంచర్స్ జారీ చేసి విజయవంతంగా రూ.9,000 కోట్లను సమీకరించిన ఏపీఎండీసీ ప్రతిష్ఠాత్మక ఆర్థిక కార్యక్రమానికి గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంస్థగా ఇంత భారీ స్థాయిలో నిధులను సమీకరించడం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ సందర్భంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి దూరదష్టితో కూడిన నాయకత్వం, మార్గదర్శకత్వానికి అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## కియా....కొత్త కార్ లాంచ్ కియా..!!

### ....కియా సోరెంటో నూతన కారు విడుదల...

### అనంతపురంలో ఉత్పత్తి ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

అనంతపురం ప్లాంట్‌లో ఉత్పత్తిని ప్రారంభించింది. భారత్‌లో తయారైన తొలి సోరెంటో వాహనం ఉత్పత్తి లైన్ నుంచి బయటకు వచ్చింది. భారతదేశంలోనే తయారు చేసి, భారతీయ వినియోగదారుల కోసం రూపొందించిన సోరెంటో, కియాకు ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ, ఈ ప్రీమియం ని భారతీయ వినియోగ దారులకు మరింత చేరువ చేస్తోంది.కియా సోరెంటో భారతదేశంలో కియా ఇండియా చేపట్టిన మల్టీ-పవర్‌ట్రెయిన్ ప్రయాణంలో ఒక ముఖ్యమైన ముందడుగు. ఇది భారత్‌లో కియా అందిస్తున్న తొలి హైబ్రిడ్ అలాగే ఆల్-వీల్ డ్రైవ్ తో వస్తుంది. వినియోగదారుల డ్రైవింగ్ మరియు యాజమాన్య అవసరాలకు అనుగుణంగా, సోరెంటో హైబ్రిడ్ మరియు డీజిల్ పవర్‌ట్రెయిన్ ఎంపికల్లో అందుబాటులో ఉంటుంది. ప్రీమియం మరియు అధునాతన సాంకేతికతకు మరింత ప్రాధాన్యతనిస్తూ, కియా సోరెంటోలో సామర్థ్యాలతో కూడిన కియా అసిస్టెంట్ అందుబాటులో ఉంటుంది. భారతదేశంలో విడుదల కానున్న సోరెంటో, ఈ సాంకేతికతను పరిచయం చేసే ప్రపంచంలోనే తొలి సోరెంటోగా నిలవనుంది. అలాగే, కియా గ్లోబల్ ఉత్పత్తి శ్రేణిలో ను తొలిసారిగా పరిచయం చేయడంతో పాటు, భారత ఆటోమొబైల్ పరిశ్రమలో కూడా ఈ సాంకేతికతను తొలిసారిగా అందుబాటులోకి తీసుకురానుంది. సంప్రదాయ వాయిస్ అసిస్టెంట్లకు భిన్నంగా, సహజమైన సంభాషణను, రియల్-టైమ్ మరియు నిరంతరం నవీకరించబడే సమాచారాన్ని అందిస్తుంది. తద్వారా ప్రతి ప్రయాణాన్ని మరింత స్మార్ట్‌గా,

## అంధకారంలో ఉన్న దొరిగిల్లు ఎస్సీ కాలనీ

**పలుమార్లు విన్నవించిన పట్టించుకోని ప్రభుత్వ సంబంధిత అధికారులు,**





**అంకుశం న్యూస్,ముదిగుబ్బ, ఆగస్టు:21:** ముదిగుబ్బ మండలంలోని దొరగిల్లు గ్రామ ఎస్సీ కాలనీలో బజారు వీధిలైట్లు చాలా రోజులుగా వెలగడం లేదని ఎస్సీ కాలనీ నివాసులు తెలిపారు బజారు వీధిలైట్లు వెలగని దాని వలన బజారులో వయసు మళ్ళిన వృద్ధులు చిన్నపిల్లలు అంగవైకల్యం కలవారు మబ్బు నా మాడాన బజారులో పోవాలంటే విషపురుగులతో భయభ్రాంతులకు గురవుతున్నారని ఎస్సీ గ్రామ ప్రజలు తెలియజేశారు ప్రభుత్వ సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మేర పెట్టుకున్న కూడా మా ఎస్సీ కాలనీ పై సమితి ప్రేమగా చూస్తున్నారని ఎస్సీ కాలనీ నివాసులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ సంబంధిత అధికారులు చూసి చూడనట్టు పోకుండా చెడిపోయిన బజారు వీధిలైట్లను మరమ్మతులు చేయాలని ఎస్సీ కాలనీ నీ అంధకారంలో లేకుండా చేయాలని ఎస్సీ కాలనీవాసులు సంబంధిత అధికారులకు టిడిపి ముదిగుబ్బ మండల ఎస్సీ సెల్ నాయకుడు నరసింహులు టిడిపి ప్రముఖ కార్యకర్త రామాంజనేయులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## తనలాభం కోసం రైతుల పొట్టకొడుతున్న ఎమ్మెల్యే అంటూమాజీ ఎమ్మెల్యే ధ్వజం

**ఎల్ నినో ప్రభావం వంకతో రైతులకు కష్టాలు తెచ్చిపెట్టిన ఎమ్మెల్యే**




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 21:** ప్రపంచమంతా ఎల్ నినో ప్రభావంతో కష్టాలు ఎదుర్కొంటుంటే ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాత్రం దాని వంకతో లాభపడ్డారని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆరోపించారు.శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రంగంపేట మండలంలోని చాగల్నాడు,వెంకటనగరం ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నీరు వస్తుందని ఎమ్మెల్యేగా నేనుండగా ప్రతి చెరువు నింపించి రెండు పంటలకు పుష్కలంగా నీరు అందించామని తెలిపారు. ప్రస్తుతం గోదావరి లో వరద నీరు పుష్కలంగా ప్రవహిస్తున్నప్పటికీ చెరువులకు నీటిని ఎందుకు విడుదల చేయలేదని మాజీ ఎమ్మెల్యే సత్తి ప్రశ్నించారు. బినామీలతో కలిసి కోట్లాది రూపాయల విలువైన మట్టిని అక్రమంగా తవ్వి తరలించడానికి ఎమ్మెల్యే నీటిని రానివ్వడం లేదని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు.మట్టి అక్రమ రవాణా ద్వారా ధనం సంపాదించడానికే ఇటువంటి చర్యలకు ఒడిగట్టారని విమర్శించారు. సొంత లాభం కోసం రైతుల పొట్ట కొట్ట వద్దని ఇప్పటికైనా అబద్ధపు ప్రగల్భాలు మానుకుని వెంటనే ఎత్తిపోతల పథకం ద్వారా చెరువులను నీటితో నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు.

## కానిస్టేబుల్ చిరుతల మల్లికార్జున అకాల మరణం

:స్వగ్రామంలో మిన్నంటిన రోదనలు..

**అధికారిక లాంచనాలతో ముగిసిన అంత్యక్రియలు**



**రాప్తాడు అంకుశం న్యూస్ ఆగస్టు 21** విధుల నిర్వహణలో భాగంగా గురువారం సాయంత్రం రాప్తాడు నుంచి ధర్మవరానికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, రాప్తాడు మండలం రామనేపల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే దుర్మరణం చెందిన కానిస్టేబుల్ చిరుతల మల్లికార్జున భౌతికకాయానికి శుక్రవారం ఉదయం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జిజిహెచ్)లో పోస్టుమార్టం పూర్తయింది. అనంతరం ఆయన మృతదేహాన్ని స్వగ్రామమైన రాప్తాడుకు తరలించగా, గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. కానిస్టేబుల్ మల్లికార్జున భౌతికకాయం స్వగృహానికి చేరుకోగానే ఆయనను కడసారి చూసేందుకు గ్రామ ప్రజలు, బంధువులు, స్నేహితులు మరియు తోటి పోలీస్ సిబ్బంది వందలాదిగా తరలివచ్చి పూలమాలలు వేసి అశ్రునయనాలతో నివాళులర్పించారు. గుడిబండ రొళ్ల, చెన్నేకొత్తపల్లి, రామగిరి పోలీసు స్టేషన్లలో విధులు నిజాయితీగా నిర్వర్తించాడు. నిరంతరం అందరినీ ఆప్యాయంగా పలకరించే మల్లికార్జున అకస్మాత్తుగా దూరమవ్వడాన్ని జీర్ణించుకోలేక కుటుంబ సభ్యులు చేసిన రోదనలు అక్కడున్న వారందరినీ కంటతడి పెట్టించాయి. ఇంటి వద్ద నుంచి స్మశాన వాటిక వరకు సాగిన అంతిమయాత్రలో ఆయన భౌతికకాయాన్ని దర్శించుకునేందుకు ప్రజలు దారిపొడవునా బారులు తీరారు. అనంతరం స్మశాన వాటిక వద్ద అంత్యక్రియల సమయంలో రాప్తాడు, రామగిరి సిఐలు వెంకటేసులు, ఎం.ఎం. వలి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వలి ఆధ్వర్యంలో, పోలీసు బలగాలు గాలిలోకి కాల్పులు జరిపి (గన్ సెల్యూట్) సంపూర్ణ అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తరపున మల్లికార్జున సతీమణి నిర్మలకు పోలీస్ అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సూర్యకుమార్, హరినాథ్, లక్ష్మినారాయణ, శివప్రసాద్ లు రూ.లక్ష తక్షణ సాయం అందజేశారు.

# విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో భక్తుల సౌకర్యమే మా మొదటి ప్రాధాన్యత





అన్నప్రసాదశీ, లడ్డు పోటు భవనాలను దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కలిసి పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్


నూతన రాజధాని అమరావతిలో అమ్మవారి ఆలయం ప్రత్యేక పాత్ర పోషించనుంది

**అంకుశం న్యూస్ విజయవాడ ఆగస్టు 21** విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దశాబ్ద కాలం నుంచి ఎదురుచూస్తున్న అన్న ప్రసాద భవనం లడ్డు పోటు భవనాలు ప్రారంభోత్సవం నేడు ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డి, ప్రభుత్వ విప్ వ్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు, స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, అమ్మవారి ఆలయ పాలకమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ గాంధీ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఈవో శీనా నాయక్ మరియు ఇతర అధికారులు ఆలయ సిబ్బంది తో కలిసి ఎంపి కేశినేని చిన్ని పాల్గొన్నారు. ముందుగా అన్న ప్రసాద భవనాన్ని, తరువాత లడ్డు పోటు భావనాలను ప్రజాప్రతినిధులు అధికారులు అంతా కలిసి పరిశీలించి అనంతరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) మాట్లాడుతూ ముందుగా శ్రావణ శుక్రవారం రోజున అన్న ప్రసాద భవనం లడ్డు పోటు భవనాలను ప్రారంభించడం శుభ పరిణామం అని అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు సహకారం తో ఈ రోజు ఈ రెండు భవనాలు నిర్మాణం చేసుకున్నాం అని ఈరోజు అన్న ప్రసాదం భవనం, లడ్డు పోటు భవనాలు ప్రారంభించుకోవడం జరిగింది అని తెలిపారు సుమారు 53 కోట్ల రూపాయిల నిధులతో ఈరోజు రెండు భవనాలను ప్రారంభించుకున్నామని ఈరెండు భవనాలు అమ్మవారి ఆలయానికి ఒక కానుక గా భావిస్తున్నాం అని అన్నారు దేవాదాయ శాఖ మంత్రి అమ్మవారి ఆలయం పై ప్రత్యేక దృష్టి పెట్టారు అని అందుకే ఈ రెండు భవనాల నిర్మాణం ఇంత త్వరితగతిన చేపట్టగలిగామని కూటమి ప్రభుత్వ సహకారంతో చేపట్టిగలిగామని అన్నారు అమ్మవారి ఆలయం గత 4 నెలలుగా రాష్ట్రం లోని అన్ని దేవాలయాల్లో 1వ స్థానం సాధించింది అని దేవాదాయ శాఖ ఉద్యోగులు అందరు కలిసికట్టుగా పనిచేసారు కాబట్టే సాధ్యపడింది అని తెలిపారు

# ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ప్రభుత్వ ఉద్యోగ నియామకాల పై సి.బి.ఐ విచారణ చేయాలి

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రీడా సంఘాల గుర్తింపు రద్దు చేయాలి

కేంద్ర ప్రభుత్వంకు, డాక్టర్ పోతుల నాగరాజు విజ్ఞప్తి.




**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 21** ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ప్రభుత్వ ఉద్యోగ నియామకాలపై ఇటీవల జరిగిన డీఎస్సీ పై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొనిసిబిఐ చేత విచారణ జరిపించాలని తప్పు చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పోతుల నాగరాజు డిమాండ్ చేశారునిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడుతూ, వారి స్వార్థం కోసం రాజకీయం చేస్తా ఎలాంటి బాధ్యత లేని పాలన చేస్తున్నారు. అని పోతుల నాగరాజు అన్నారు ఒకరి మీద ఒకరు ఆధిపత్యం కోసం, వారి అక్రమాలు, అవినీతి, రాజకీయాల కోసం నిరుద్యోగ యువత ను బలి చేస్తున్నారు. అని పోతుల నాగరాజు అన్నారు వేల కోట్ల అవినీతి అక్రమాలకు పాల్పడుతు, వారి అవినీతి రాజకీయాలను కప్పి పుచ్చు కొనే ప్రయత్నం లో ప్రభుత్వ ఉద్యోగ నియామాకాలలో కూడా అక్రమాలు చేస్తా రాష్ట్ర భవిష్యత్తు ను నాశనం చేస్తున్నారు. అని పోతుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు ఈ రెండు ప్రాంతీయ పార్టీ లతో ప్రజలు విసుగు చెందారు, చివరికి పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించడం చేత కాలేదు, అందుకే రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ఒక్కటే డిమాండ్ చేస్తున్నది. 2014 నుంచి ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల పైన, కేంద్రీయ విద్యా సంస్థ లలోను, నీట్, ఋాజ, గ్రూప్ 1,2,లలో జరిగిన స్పోర్ట్స్ కోట అడ్మిషన్స్ పైన, జదీ× చేత విచారణ జరిపి ఇక్కడ తప్పు చేసిన అధికారుల ను, ప్రజాప్రతినిధులను కఠినంగా శిక్షయించాలని, కేంద్ర ప్రభుత్వంను డాక్టర్ పోతుల నాగరాజు డిమాండ్ చేశారు

# నీతులు చెప్పడం కాదు.. దాటవేసే ధోరణి మానుకొని ఆచరించడం నేర్చుకోవాలి

శాసన మండలి సమావేశాల్లో ఎమ్మెల్సీ తోట



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు:** ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు రూలింగ్ పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మండలిలో సభ్యులు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా దాటవేసే ధోరణి సరికాదని అన్నారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, యువత తమ సమస్యలకు పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని ఆశగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. వైస్ చైర్మన్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక సందర్భంగా రూలింగ్ పార్టీ నుంచి ఎవరూ పాల్గొనకపోవడం దురదృష్టకరమని తోట త్రిమూర్తులు వ్యాఖ్యానించారు. గతంలో స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి సంప్రదాయాలను పాటించేవని గుర్తు చేశారు. కౌన్సిల్‌లో నాదెండ్ల మనోహర్ రూల్ బుక్‌ను ప్రస్తావిస్తూ మాట్లాడిన సందర్భంలో తోట త్రిమూర్తులు సూటిగా స్పందించారు. “నీతులు చెప్పడమే కాదు.. ఆచరించాలి” అని అన్నారు. చట్టాలు, సభా సంప్రదాయాల గురించి మాట్లాడే ముందు వాటిని ఆచరించాల్సిన బాధ్యత కూడా గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని గర్వంగా, అహంకారంగా వినియోగించకూడదని తోట త్రిమూర్తులు హితవు పలికారు. అధికారంలో ఉన్నవారు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని, ప్రభుత్వ వైఖరిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు.

# వెట్టిచాకిరీపై శ్రీ సత్యసాయి జిల్లా యంత్రాంగం ఉక్కుపాదం





తక్షణ ఆర్థిక సాయం, వైద్యం ఓ స్వగ్రామాలకు రవాణా

బాధ్యులపై ూజ/ూ అట్రాసిటీ, వెట్టిచాకిరీ నిరోధక చట్టాల కింద ఫీ×= నమోదు

బాధితులకు వైద్యం, ఆహారం మరియు మహారాష్ట్రకు పంపేందుకు ప్రత్యేక రవాణా సౌకర్యం.

శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**అంకుశం న్యూస్పుట్టపర్తి, ఆగస్టు 21:** శ్రీ సత్యసాయి జిల్లాలో వెట్టిచాకిరి పై సత్యసాయి జిల్లా యంత్రాంగం ఉక్కు పాదం మోపింది బాధితులకు తక్షణ ఆర్థిక సాయం వైద్యం అందించింది జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ప్రత్యేక చొరవతో వెట్టిచాకిరిపై అధికార యంత్రాంగం మెరుపుదాడులు నిర్వహించింది ఇటీవల శ్రీ సత్యసాయి జిల్లాలో వివిధ పనులు చేసుకోవడానికి వచ్చిన మహారాష్ట్రకు చెందిన గిరిజన (ూ) పేద కార్మికులను అప్పుల నెపంతో శ్రీ సత్యసాయి జిల్లాకు అక్రమంగా రవాణా చేసి, బొగ్గు భట్టీల్లో బంధించి అమానుషంగా వెట్టిచాకిరీ చేయిస్తున్న అంతర్రాష్ట్ర రాకెట్‌ను శ్రీ సత్యసాయి జిల్లా యంత్రాంగం ధ్వంసం చేసింది. జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ బృందాలు మెరుపు దాడులు నిర్వహించి, పసిపిల్లలతో సహా మొత్తం 40 మంది గిరిజన బాధితులను నరకం నుండి సురక్షితంగా రక్షించాయి. మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లా, నిజాంపూర్ తాలూకా, ఆదివాసీవాడి (కోషింబాలే) గ్రామానికి చెందిన గిరిజన కుటుంబాల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అక్రమంగా తరలించారు. మహారాష్ట్రకు చెందిన శ్రీకాంత్ జాన్షు కోలి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తక్షణమే స్పందించారు. రెండు ఆర్‌డీఓ డివిజన్ల పరిధిలో ప్రత్యేక బలగాలు విడిపోయి ఏకకాలంలో నిర్వహించిన తనిఖీల వివరాలు,కొత్తచెరువు డివిజన్, పుట్టపర్తి ఆర్‌డీఓ పి. సువర్ణ నేతృత్వంలో కొత్తచెరువు మండలం, తలమర్ల గ్రామంలోని బొగ్గు తయారీ స్థావరంపై దాడి చేసి దార్శన్ జాధవ్ (30), మంజుల (23), కార్తికి (4 నెలలు), నికిత (8 ఏళ్ళు) అనే బాధితులను కాపాడారు. పెనుకొండ ఆర్‌డీఓ టి. ఆనంద కుమార్ సారథ్యంలో గోరంట్ల మండలం చింతలపల్లి, ముతరాయని తండా (వానవోలు పంచాయతీ) మరియు పులేరు రోడ్డు వద్ద దాడులు నిర్వహించి 36 మందిని రక్షించారు. బాధితుల్లో 4 నెలల పసిపాప నుంచి 63 ఏళ్ల వృద్ధుల వరకు ఉన్నారు. భట్టీల్లో నరకయాతన అహ్మద్‌నగర్ జిల్లాకు చెందిన ప్రధాన కాంట్రాక్టర్ రమేష్ తారు రాథోడ్, ఆష్టి తాలూకాకు చెందిన ఏజెంట్/మధ్యవర్తి ప్రకాష్ దేవిచంద్ రాథోడ్‌లు అప్పుల పేరుతో ఈ పేద కుటుంబాలను మోసగించారు. తాగునీరు, విద్యుత్, శౌచాలయాలు లేని అపరిశుభ్ర తాత్కాలిక గుడారాల్లో వీరిని బంధించారు.నల్లటి దట్టమైన పొగ, తీవ్రమైన వేడి ఉండే బొగ్గు భట్టీల్లో రాత్రింబవళ్ళు కనీస విశ్రాంతి లేకుండా పని చేయిస్తూ, పైసా కూలీ ఇవ్వకుండా బాండెడ్ లేబర్‌గా మార్చేశారు. “మా అజ్ఞానాన్ని, పేదరికాన్ని ఆసరాగా చేసుకుని మా బతుకులను చీకటి కొట్టులోకి నెట్టారు. కలెక్టర్ అధికారులు రాకపోయి ఉంటే మేం ఇక్కడే ప్రాణాలు వదిలేవాళ్ళం” అని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. వెట్టిచాకిరీ నిరోధక చట్టం - 1976 కింద బాధితులందరికీ ఆర్‌డీఓలు అధికారికంగా ‘రిలీజ్ సర్టిఫికెట్లు’ పంపిణీ చేశారు. కాంట్రాక్టర్లు వీరిపై మోపిన అక్రమ రుణాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. బాధితులకు తక్షణమే భోజనం, రక్షణ కల్పించి, మెడికల్ క్యాంప్ నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేశారు. కలెక్టరేట్ వద్ద వారికి అవసరమైన ఆర్థిక సాయం, ప్రయాణ ఖర్చులు అందించి, ప్రత్యేక వాహనాల్లో మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లా నిజాంపూర్ తాలూకాకు సురక్షితంగా పంపించారు.

**జిల్లా కలెక్టర్ హెచ్చరిక...**

“మానవ హక్కులను కాలరాస్తూ, అమాయక గిరిజన కార్మికులను అక్రమ రవాణా చేసి వెట్టిచాకిరీకి గురిచేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. ఇటువంటి అక్రమ వ్యాపారాలు, శ్రమదోపిడీలపై జిల్లావ్యాప్తంగా నిరంతరం తనిఖీలు కొనసాగుతాయి” అని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అధికారులు స్పష్టం చేశారు.

## నూతన ఎమ్మెల్సీ రమాదేవికి జిల్లాలో ఘన స్వాగతం

### ఎమ్మెల్యే దగ్గుపాటి,ఎంపీ అంబికాతో కలిసి నగరంలో భారీ ర్యాలీ



**అంకుశం న్యూస్,అనంతపురం,ఆగస్టు:21:** నూతన ఎమ్మెల్సీ వడ్డె దళవాయి రమాదేవికి అనంతపురం జిల్లాలో ఘన స్వాగతం లభించింది.ఎవరూ ఊహించని విధంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకున్న రమాదేవి తొలిసారి జిల్లాకు వచ్చిన సందర్భంగా వడ్డెర్లు, బీసీలు,టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.ముందుగా ఆమె ఎమ్మెల్యే దగ్గుపాటి,ఎంపీ అంబికా కుటుంబ సభ్యులతో కలిసి గుత్తి లోని బాట్ల సుంకులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అక్కడి నుంచి వడ్డెర్లు,బీసీ నేతలతో కలసి అనంతపురం నగరానికి వచ్చారు. తపోవనం వద్ద వడ్డెర్లు,బీసీలు భారీ గజమాలతో స్వాగతం చెప్పారు.అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి,ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.సప్తగిరి సర్కిల్,టవర్ క్లాక్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ సాగింది.ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే,ఎంపీతో కలిసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఎమ్మెల్సీ రమాదేవి మాట్లాడుతూ బీసీల్లో అట్టడుగున ఉన్న వడ్డెర కులానికి చెందిన నాకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారన్నారు.ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.సామాన్య క్లస్టర్ ఇన్ ఛార్జిగా ఉన్న నాకు ఈ అవకాశం రావడంలో ఎమ్మెల్యే దగ్గుపాటి కృషి ఎంతో ఉందని ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు.నా వడ్డెర కులస్థులు నా వెన్నంటే ఉండి ప్రోత్సహించారని కచ్చితంగా వారి కోసం పని చేస్తానని ఆమె చెప్పారు.వారికి ఏ కష్టం ఆడబిడ్డగా ముందుంటానని చట్టసభలో మా వాణి వినిపిస్తానని చెప్పారు.మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం ఆడబిడ్డకు ఎమ్మెల్సీగా అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.బీసీలంటే టీడీపీ టీడీపీ అంటే బీసీలన్నది మరోసారి నిరూపించారన్నారు.రమాదేవి గతంలో యూనిట్ ఇన్ ఛార్జిగా,అంగన్వాడీ సంఘం పార్లమెంట్ అధ్యక్షురాలిగా పని చేశారన్నారు.ఒకటిన్నర సంవత్సరం నుంచి క్లస్టర్ ఇన్ ఛార్జిగా ఎంతో కష్టపడి పని చేస్తున్నారన్నారు.ఏపని ఇచ్చినా వందశాతం పూర్తి చేస్తున్నారన్నారు.డోర్ టూ డోర్ కార్యక్రమం కూడా 95శాతం పూర్తి చేశారన్నారు.పార్టీలో క్రమశిక్షణ,బాధ్యతగా ఉంటే ఎవరికైనా పదవులు వస్తాయని చెప్పడానికి రమాదేవి నిదర్శనం అన్నారు.బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34శాతం రిజర్వేషన్లతో పాటు 38వేల కోట్ల బడ్జెట్ లో కేటాయించారన్నారు.ఇటు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీలు ఉంటే అందులో బీసీలకు ఒకరికి అవకాశం ఇచ్చారన్నారు.మొదటి నుంచి అనంతపురంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు.అందులో భాగంగా ఈసారి బీసీ మహిళకు ఎమ్మెల్సీ అన్నది చిన్న విషయం కాదన్నారు.ఒక సామాన్య క్లస్టర్ ఇన్ ఛార్జి వడ్డెర కులానికి చెందిన మహిళకు పిలిచి అవకాశం ఇచ్చారన్నారు.గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వడ్డెర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారన్నారు.ఇప్పటికే పట్టణాల్లో 33.33శాతం, గ్రామాల్లో 34శాతం స్థానిక సంస్థల్లో బీసీలకు అవకాశం కల్పించారన్నారు.మేమంతా ఐకమత్యంగా చట్టసభల్లో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తామని ఎంపీ అంబికా తెలిపారు.

## రత్నగిరి శ్రీకొల్లాపురీ మహాలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్న ఆర్డీవో



**అంకుశం న్యూస్,మడకశిర, ఆగస్టు:21:** శ్రీ సత్యసాయి జిల్లా,మడకశిర నియోజకవర్గం,రొళ్ళ మండలంలోని సుప్రసిద్ధ పురాతన చారిత్రక ఆధ్యాత్మిక పర్యాటక మహాక్షేత్రమైన రత్నగిరిలో వెలసిన శ్రీకొల్లాపురీ మహాలక్ష్మీ అమ్మవారిని మడకశిర రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీమతి నాగప్రసన్నలక్ష్మి దర్శించుకున్నారు.శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారికి చీర,వడి బియ్యం సమర్పించారు.ఆలయ అర్చకులు అమ్మవారికి కుంకుమార్చన,ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.ఆలయ ధర్మకర్తలు,సంస్థానం రాజ వంశీకులు,ఆలయ ధర్మకర్తలు రాజా రంగప్పరాజు ఆర్డీవోని ఆలయ మర్యాదలతో సత్కరించారు.తర్వాత రత్నగిరి కోటలోని శ్రీ కాళికాంభ కమటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆర్డీవో గారికి తీర్థప్రసాదాలు అందించి,సత్కరించారు.